సల్లమ్ వ 'అలా మిల్లతి అబీనా ఇబ్రాహీమ 'హనీఫన్ వమాకాన మినల్ ముష్రికీన్."- 'మేము ఇస్లామ్ ధర్మ ఆధారంగా, చిత్త శుద్ధివచనం ద్వారా, మా ప్రవక్త ధర్మం ద్వారా, మా తండ్రి ఇబ్రాహీమ్ (అ) సంఘం ద్వారా ఉదయించేసాము. ఆయన వేరుగాఉండేవారు, ఆయన ముష్రికుల్లోని వారు కారు.' (అ'హ్మద్, దారమి)

=====

٧- بَابُ الدَّعْوَاتِ فِيْ الْأَوْقَاتِ

7. వివిధ సమయాల్లో చేసే దు'ఆలు

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٤١٦ - [١] (متفق عليه) (٧٤٨/٢)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ أَنَّ أَحَدَكُمْ إِذَا أَرَادَ أَنْ يَّأْتِيَ أَهْلَهُ قَالَ: "بِسْمِ اللهِ اَللّٰهُمَّ جَنِّبْنَا الشَّيْطَانَ وَجَنِّبِ الشَّيْطَانَ مَا رَزَقْتَنَا فَإِنَّهُ إِنْ يُقَدَّرَ بَيْنَهُمَا وَلَدٌ فِيْ ذٰلِكَ لَمْ يَضُرَّهُ شَيْطَانٌ أَبَدًا".

2416. (1) [2/748-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీలో ఎవరైనా తన భార్యవద్దకు గాని, బానిసరాలివద్దకు గాని, సంభోగ ఉద్దేశ్యంతో వెళ్ళినపుడు సంభోగానికి ముందు ఈ దు'ఆను పఠించాలి, ఫలితంగా అల్లాహ్ (త) వానికి సంతాన భాగ్యం ప్రసాదిస్తే, షై'తాన్ అతని సంతానానికి ఎటువంటి హాని తలపెట్టలేడు. ఆ దు'ఆ ఇది, "బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్‌నష్షై'తాన్ వ జన్నిబి షైతాన్ మా ర'జఖ్తనా." - 'అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. ఓ అల్లాహ్ మమ్మల్ని షై'తాన్ నుండి రక్షించు. ఇంకా నీవు మాకు ప్రసాదించిన దాన్ని కూడా షై'తాన్ నుండి రక్షించు.' [78] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤١٧ - [٢] (متفق عليه) (٧٤٨/٢)

وَعَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يَقُوْلُ عِنْدَ الْكَرْبِ: "لَا إِلٰهَ إِلَّا اللهُ الْعَظِيْمُ الْحَلِيْمُ لَا إِلٰهَ إِلَّا اللهُ رَبُّ الْعَرْشِ الْعَظِيْمِ لَا إِلٰهَ إِلَّا اللهُ رَبُّ السَّمَاوَاتِ وَرَبُّ الْأَرْضِ رَبُّ الْعَرْشِ الْكَرِيْمِ".

2417. (2) [2/748-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) విచారం, దుఃఖం ఆందోళనకరమైన సమయాల్లో ఈ దు'ఆను పఠించేవారు,

"లా ఇలాహ ఇల్లల్లాహుల్ అజీముల్ హలీము, లా ఇలాహ ఇల్లల్లాహు రబ్బుల్ అర్షిల్ అజీమి, లా ఇలాహ ఇల్లల్లాహు రబ్బుస్సమావాతి వ రబ్బుల్ అర్జి వ రబ్బుల్ అర్షిల్ కరీమి." - 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయన గొప్పవాడు, వివేకవంతుడూను. అల్లాహ్ తప్ప ఆరాధ్య లెవరూ లేరు ఆయన మహా సింహాసనానికి ప్రభువు. అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయన ఆకాశాలకు ప్రభువు, భూమికి ప్రభువు. గౌరవప్రదమైన సింహాసనానికి ప్రభువు.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤١٨ - [٣] (متفق عليه) (٧٤٨/٢)

وَعَنْ سُلَيْمَانَ بْنِ صُرَدٍ قَالَ: اسْتَبَّ رَجُلَانِ عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم وَنَحْنُ عِنْدَهُ جُلُوْسٌ وَأَحَدُهُمَا يَسُبُّ صَاحِبَهُ

---

78) వివరణ-2416: జిమా (సంభోగం) నియమాల్లో ఈ దు'ఆ పఠించడం కూడా ఉంది. దీనివల్ల అంతర్బాహ్యాల్లో శుభం ఉంది. భార్యాభర్తలిద్దరూ ఈ దు'ఆను పఠించాలి. దీనివల్ల వీరిద్దరి మరియు సంతానం మధ్య షైతాన్ ప్రమేయం ఉండదు. జ'అఫర్ బిన్ ము'హమ్మద్ ఇలా అంటున్నారు, "ఒకవేళ సంభోగం చేసినపుడు ఈ దు'ఆ పఠించకపోతే మర్మాంగంపై షై'తాన్ పట్టు ఉంటుంది. అతనితో పాటు వాడు కూడా సంభోగం చేస్తాడు. వాడు కూడా పురుషునిలా స్త్రీ మర్మాంగంలో వీర్యాన్ని వదులుతాడు. ఇటువంటి సమయంలో స్త్రీ గర్భం ధరిస్తే ఉత్తమ సంతానం జన్మించదు." ఇబ్నె 'అబ్బాస్ వద్దకు ఒక వ్యక్తి వచ్చి, "నా భార్య పడుకొని లేచినపుడు ఆమె మర్మాంగంలో అగ్ని జ్వాల ఉంది, ఇలా ఎందుకు జరిగింది?" అని ప్రశ్నించాడు. దానికి ఇబ్నె 'అబ్బాస్ సమాధానమిస్తూ, ఇది షై'తాన్ మర్మాంగం, నీవు సంభోగానికి ముందు బిస్మిల్లా హిర్ర'హ్మానిర్ర'హీమ్ తప్పకుండా పఠించు కుంటూ ఉండు," అని సలహా యిచ్చారు. దీన్ని గురించి వివరంగా ఇస్లామీ వ'జాయిఫ్ లో ఉంది. ప్రవక్త (స) షై'తాన్ ఆ బిడ్డను ఏవిధంగానూ హాని చేకూర్చలేడని అంటే అర్థం ఉత్తమ విశ్వాస సంతానం జన్మిస్తుందని, అవిశ్వాసి జన్మిం చడని, హాని తలపెట్టలేడని షై'తాన్ కుట్రలకు, పన్నాగాలకు మంత్ర తంత్రాలకు గురికాడని, లేదా జన్మించిన తర్వాత షై'తాన్ ఆ బిడ్డను గిల్లలేడని అర్థం. ఏది ఏమైనా ఇటువంటి సమయంలో కూడా అల్లాహ్‌ను మరువరాదని అర్థం.

مُغْضَبًا قَدْ احْمَرَّ وَجْهُهُ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِنِّيْ لَأَعْلَمُ كَلِمَةً لَوْ قَالَهَا لَذَهَبَ عَنْهُ مَا يَجِدُ من الغضبِ أَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ". فَقَالُوْا لِلرَّجُلِ: أَلَا تَسْمَعُ مَا يَقُوْلُ النَّبِيُّ صلى الله عليه وسلم؟ قَالَ: إِنِّيْ لَسْتُ بِمَجْنُوْنٍ.

2418. (3) [2/748-ఏకీభవితం]

సులైమాన్ బిన్ 'సురద్ (ర) కథనం: ప్రవక్త (స) సమక్షంలో ఇద్దరు వ్యక్తులు పరస్పరం తిట్టుకున్నారు. అప్పుడు మేము ప్రవక్త (స) వద్ద కూర్చున్నాము. వారిలో ఒకరు కోపంగా రెండవ వ్యక్తిని తిట్టాడు. కోపంతో అతని ముఖం మండిపోతుంది. ఈ పరిస్థితి చూసి ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఒక పవిత్ర వచనం ఉంది. ఒకవేళ కోపంతో ఉండి తిడుతున్న ఈ వ్యక్తి ఆ వచనాన్ని పఠిస్తే అతని కోపమంతా తొలగిపోతుంది. ఆ వచనం: "అ'ఊజు'బిల్లాహి మినష్షై'తా నిర్రజీమ్." ప్రజలు ఆ వ్యక్తితో, 'వింటున్నావా, ప్రవక్త (స) ఏమంటున్నారో? అంటే నువ్వు కోపంలో ఉన్నావు. ఇది షై'తాన్ వల్ల జరుగుతుంది. అందు వల్ల షై'తాన్‌ను కోపాన్ని దూరం చేయడానికి, ''అ'ఊజు' బిల్లాహి మినష్షై'తానిర్రజీమ్'' అని పలుకు,' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'నేను పిచ్చి వాడ్ని మతిస్థిమితం లేనివాడ్ని కాను. ఈ వచనం పిచ్చి వాళ్ళను, సంతులనం కోల్పోయిన వారిచేత చదివిస్తారు,' అని అన్నాడు.[79] (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤١٩ - [٤] (متفق عليه) (٧٤٨/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا سَمِعْتُمْ صِيَاحَ الدِّيْكَةِ فَسَلُوا اللهَ مِنْ فَضْلِهِ فَإِنَّهَا رَأَتْ مَلَكًا وَإِذَا سَمِعْتُمْ نَهِيْقَ الْحِمَارِ فَتَعَوَّذُوْا بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ فَإِنَّهُ رَأَى شَيْطَانًا".

2419. (4) [2/748-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త(స) ప్రవచనం, మీరు కోడిపుంజు కూత వింటే అల్లాహ్‌ను ఆయన అనుగ్రహాన్ని అర్థించండి. ఎందుకంటే ఆ కోడి పుంజు దైవదూతను చూచింది. అంటే మీరు ఇలా పలకండి: "*అల్లాహుమ్మ ఇన్ని అస్అలుక మిన్‌ఫజ్‌లిక.* " - 'ఓ అల్లాహ్ నేను నీ అనుగ్రహాన్ని అర్థిస్తున్నాను.' అదేవిధంగా మీరు గాడిద శబ్దంవింటే షై'తాన్ నుండి శరణుకోరండి. ఎందుకంటే ఆ గాడిద షై'తాన్‌ను చూచింది. అంటే గాడిద శబ్దం విని ఇలా పలకాలి: "*అల్లాహుమ్మ ఇన్ని అఊజుబిక మినష్షైతానిర్రజీమ్.* "- 'ఓ అల్లాహ్ బహిష్కరించబడిన షై'తాన్ నుండి నీ శరణు కోరుతున్నాను.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٢٠ - [٥] (صحيح) (٧٤٩/٢)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا اسْتَوَى عَلَى بَعِيْرِهِ خَارِجًا إِلَى السَّفْرِ: "كَبَّرَ ثَلَاثًا ثُمَّ قَالَ:(سُبْحَانَ الَّذِيْ سَخَّرَ لَنَا هَذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِيْنَ وَإِنَّا إِلى رَبِّنَا لَمُنْقَلِبُوْنَ..٤٣، ١٣) اَللّٰهُمَّ إِنَّا نَسْأَلُكَ فِيْ سَفَرِنَا هَذَا الْبِرَّ وَالتَّقْوَى وَمِنَ الْعَمَلِ مَا تَرْضَى اَللّٰهُمَّ هَوِّنْ عَلَيْنَا سَفَرَنَا هَذَا وَاطْوِ لَنَا بُعْدَهُ. اَللّٰهُمَّ أَنْتَ الصَّاحِبُ فِيْ السَّفَرِ وَالْخَلِيْفَةُ فِيْ الْأَهْلِ وَالْمَالِ. اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ وَكَآبَةِ الْمَنْظَرِ وَسُوْءِ الْمُنْقَلَبِ فِيْ الْمَالِ وَالْأَهْلِ".

وَإِذَا رَجَعَ قَالَهُنَّ وَزَادَ فِيْهِنَّ: "آيِبُوْنَ تَائِبُوْنَ عَابِدُوْنَ لِرَبِّنَا حَامِدُوْنَ". رَوَاهُ مُسْلِمٌ.

2420. (5) [2/749-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణం చేయ నిశ్చయించినపుడు ఒంటెపై కూర్చున్న తర్వాత: ''మూడుసార్లు, 'అల్లాహ్ అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్' అని పలికి ఒకసారి ఈ దు'ఆను పఠించేవారు, '' 'సుబ్'హానల్లజీ స'ఖ్ఖరలనా హా'జహ్ వమా కున్నా లహు ముఖ్రినీన వఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్.' అల్లాహుమ్మ ఇన్నా నస్అలుక ఫీ సఫరినా హా'జ'ల్ బిర్ర వత్తఖ్వా వమినల్ అమలి మా తర్'దా అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫ్ రనా హా'జ'హ్ వత్విలనా బు'ఉదహు, అల్లాహుమ్మ

79) వివరణ-2418: ఇస్తిఆజహ్ అంటే "అ'ఊజుబిల్లాహి మినష్షై'తానిర్రజీమ్"కి చాలా ప్రాముఖ్యత ఉంది. షై'తాన్ కుట్రల నుండి మోసాల నుండి తప్పించుకోవడానికి, కోపాన్ని తొలగించడానికి ఇదొక చాలా మంచి సాధనం. ఖుర్ఆన్‌లో అల్లాహ్ (త) ఇలా ఆదేశిస్తున్నాడు, "ఒక వేళ షై'తాన్ కుట్రలకు, మోసాలకు గురయితే అల్లాహ్ ను శరణు కోరండి. ఎందుకంటే, అల్లాహ్ అంతా వినే వాడు, అన్నీ తెలిసినవాడూను." ప్రవక్త(స),అనుచరులు ఈ దు'ఆను పఠించి షై'తాన్ నుండి అల్లాహ్ శరణు కోరారు. ప్రత్యేకంగా కోపం ఉన్నప్పుడు దీన్ని చదవటం వల్ల అల్లాహ్ ఆదేశంతో షై'తాన్ నుండి రక్షణ లభిస్తుంది. తిట్టినవాడు ఈ దు'ఆను పఠించ లేదు. అజ్ఞానం వల్ల కావచ్చు లేదా మూర్ఖత్వం వల్ల కావచ్చు.

టున్నాను. అంటే ఇలా దు'ఆ చేసేవారు. "*అల్లాహుమ్మ ఇన్నీ అఊజుబిక మిన్ వఅసాయి స్సఫరి వ కఆబతిల్ మున్ఖలబి వల్హౌరి బాదల్ కౌరి వమిన్ దావతిల్ మజ్లూమి వమిన్ సూయిల్ మన్ జరి ఫిల్అహ్లి వల్మాలి.*" (ముస్లిమ్)

٢٤٢٢ - [٧] (صحيح) (٧٤٩/٢)

وَعَنْ خَوْلَةَ بِنْتِ حَكِيْمٍ قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "مَنْ نَزَلَ مَنْزِلًا فَقَالَ: "أَعُوْذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَاخَلَقَ لَمْ يَضُرَّهُ شَيْءٌ حَتَّى يَرْتَحِلَ مِنْ مَنْزِلِهِ ذَلِكَ". رَوَاهُ مُسْلِمٌ.

2422. (7) [2/749-దృఢం]

'ఖౌలహ్ బిన్తె 'హకీమ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను, 'ఎవరైనా ప్రయాణంలో ఒకచోట దిగి, అక్కడ విశ్రాంతి తీసుకొని ఈ దు'ఆను పఠిస్తే అక్కడ ఉన్నంతసేపు అతనికి ఏ వస్తువూ హానిచేకూర్చ లేదు. ఆ దు'ఆ ఇది: "అఊజుబిక లిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మాఖలఖ" - 'అల్లాహ్ సృష్టించిన వాటి చెడు నుండి, ఆయన సంపూర్ణ వచనాల ద్వారా నేను శరణు కోరుతున్నాను.' (ముస్లిమ్)

٢٤٢٣ - [٨] (صحيح) (٧٥٠/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: يَا رَسُوْلَ اللهِ مَا لَقِيْتُ مِنْ عَقْرَبٍ لَدَغَتْنِيْ الْبَارِحَةَ قَالَ: "أَمَا لَوْ قُلْتَ حِيْنَ أَمْسَيْتَ: "أَعُوْذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ لَمْ تَضُرَّكَ". رَوَاهُ مُسْلِمٌ.

2423. (8) [2/750-దృఢం]

అబూ హురైరహ్ (ర)కథనం: ఒక వ్యక్తి ప్రవక్త (స) వద్దకు వచ్చి "ఓ అల్లాహ్ ప్రవక్తా! నిన్న రాత్రి నాకు ఒక తేలు కుట్టటం వల్ల చాలా బాధ కలిగింది," అని విన్నవించు కున్నాడు. దానికి ప్రవక్త (స) 'ఒకవేళ నువ్వు సాయంత్రం, "అ'ఊజు'బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రిమా 'ఖలఖ," అని పఠించి ఉంటే ఈ తేలు కుట్టిఉండేది కాదు, మరే వస్తువూ హానిచేకూర్చి ఉండేది కాదు' అని అన్నారు. (ముస్లిమ్)

٢٤٢٤ - [٩] (صحيح) (٧٥٠/٢)

وَعَنْهُ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا كَانَ فِيْ سَفَرٍ وَأَسْحَرَ يَقُوْلُ: "سَمِعَ سَامِعٌ بِحَمْدِ اللهِ وَحُسْنِ بَلَائِهِ عَلَيْنَا وَرَبَّنَا صَاحِبْنَا وَ أَفْضِلْ عَلَيْنَا عَائِذًا بِاللهِ مِنَ النَّارِ". رَوَاهُ مُسْلِمٌ.

అంతస్సాహిబు ఫిస్సఫరి వల్ఖలీఫతు ఫిల్అహ్లి, అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ వఅసాయి స్సఫరి వ కఅబతిల్ మన్జరి వసూయిల్ మున్ఖలబి ఫిల్మాలి వల్అహ్లి." - 'అల్లాహ్ (త) పరిశుద్ధుడు. ఆయనే మన కోసం ఈ వాహనాన్ని లోబరచాడు. అంతే గానీ దాన్ని మనం మన అధీనంలో చేసే శక్తి మనకెక్కడిది? మనం మన ప్రభువు వైపు మరలవలసి ఉన్నవారమే. ఓ అల్లాహ్! మేము ఈ ప్రయాణంలో నిన్ను మంచిని, దైవభీతిని, ఇంకా నీకు ప్రీతికరమైన ఆచరణను అర్థిస్తున్నాము. ఓ అల్లాహ్! ఈ ప్రయాణాన్ని సులభతరం చేయి. ఇంకా దాని దూరాన్ని చుట్టివేయి. ఓ అల్లాహ్! ఈ ప్రయాణంలో నీవే మా ఆప్త మిత్రుడవు, మా ఇంటి మంచీ చెడ్డలను చూచే సంరక్షకుడివి. ఓ అల్లాహ్! ప్రయాణపు కష్టాల నుండి, చెడు దృశ్యాల నుండి, ఇంట్లోని అనివార్య పరిస్థితుల నుండి, భార్యా బిడ్డల చెడు స్థితిని చూడటాన్నుండి నీ శరణు కోరుతున్నాను.'

ప్రవక్త (స) ప్రయాణం నుండి తిరిగి వచ్చిన తర్వాత పైన పేర్కొన్న వచనాల్నే పఠించేవారు. వాటితో పాటు ఈ వచనాల్ని కూడా పఠించేవారు, "*ఆయిబూన, తాయిబూన, ఆబిదూన లిరబ్బినా హామిదూన,*"- 'మేము తిరిగివచ్చాము, మేము పశ్చాత్తాపం చెందేవాళ్ళం, ఆరాధించే వాళ్ళం, మా ప్రభువు గొప్పతనాన్ని కొనియాడేవాళ్ళం.' (ముస్లిమ్)

٢٤٢١ - [٦] (صحيح) (٧٤٩/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ سَرْجِسَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَافَرَ يَتَعَوَّذُ مِنْ وَعْثَاءِ السَّفَرِ وَكَآبَةِ الْمُنْقَلَبِ وَالْحَوْرِ بَعْدَ الْكَوْرِ وَ دَعْوَةِ الْمَظْلُوْمِ وَسُوْءِ الْمَنْظَرِ فِيْ الْأَهْلِ وَالْمَالِ. رَوَاهُ مُسْلِمٌ.

2421. (6) [2/749-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ సర్జిస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణం చేస్తే ప్రయాణంలో ప్రయాణపు కష్టాలు నష్టాల నుండి, చెడు స్థితిలో తిరిగి రావటాన్నుండి, స్థితి మార్పు నుండి, లాభం తర్వాత నష్టాన్నుండి, వృద్ధి తర్వాత పతనం నుండి, బాధితుని ఆర్తనాదం నుండి, భార్యా బిడ్డలను, ధనసంపదలను చెడు స్థితిలో చూడటాన్నుండి నేను అల్లాహ్ శరణు కోరుకుం

2424. (9) [2/750-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో ఉన్నప్పుడు సహ్రీ సమయంలో ఈ దు'ఆను పఠించేవారు: "సమి'అ సామి'ఉన్ బి'హమ్దిల్లాహి వ'హుస్ని బలాయి'హీ అలైనా, రబ్బనా 'సాహిబ్నా వఅఫ్'దిల్ అలైనా 'ఆయి'జ'న్ బిల్లాహి మినన్నారి" - 'అల్లాహ్ స్తోత్రాన్ని, మనపై ఉన్న అనుగ్రహాల గురించి వినేవాడు విన్నాడు. ఓ మా ప్రభూ! మాతో ఉండు, మమ్ము అనుగ్రహించు. నరకం నుండి నేను అల్లాహ్ శరణు కోరుతున్నాను.' (ముస్లిమ్)

٢٤٢٥ - [١٠] (متفق عليه) (٧٥٠/٢)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا قَفَلَ مِنْ غَزْوٍ أَوْ حَجٍّ أَوْ عُمْرَةٍ يُكَبِّرُ عَلَى كُلِّ شَرَفٍ مِنَ الْأَرْضِ ثَلَاثَ تَكْبِيْرَاتٍ ثُمَّ يَقُوْلُ: "لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ. آيِبُوْنَ تَائِبُوْنَ عَابِدُوْنَ سَاجِدُوْنَ لِرَبِّنَا حَامِدُوْنَ صَدَقَ اللهُ وَعْدَهُ وَنَصَرَ عَبْدَهُ وَهَزَمَ الْأَحْزَابَ وَحْدَهُ".

2425. (10) [2/750-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) యుద్ధం నుండి లేదా 'హజ్జ్ నుండి లేదా 'ఉమ్రహ్ నుండి తిరిగి వచ్చినప్పుడు మార్గంలో ఎత్తుగా ఉన్న ప్రాంతాల్లో మూడు సార్లు "*అల్లాహు అక్బర్*" అని అంటారు. ఆ తరువాత ఈ దు'ఆను ఒకసారి పఠిస్తారు: "లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్దహు లాషరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షయ్ఇన్ ఖదీర్. 'ఆయిబూన, తాయిబూన 'ఆబిదూన, సాజిదూన లిరబ్బినా 'హామిదూన 'సదఖల్లాహు వ'అదహు వన'సర 'అబ్దహు వ 'హ'జమల్ అహ్'జాబ వ'హ్దహు." -'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయనకు ఎవరూ సాటి లేరు. రాజ్యం ఆయనదే, స్తోత్రం ఆయనదే. ఆయన ప్రతి విషయంపై శక్తిగలవాడు. మేము తిరిగి వచ్చాము. పశ్చాత్తాపం చెందేవారుగా, ఆరాధించేవారుగా, సజ్దాచేసే వారుగా, తన ప్రభువు స్తోత్రం చేసేవారుగా. అల్లాహ్ (త) తన వాగ్దానాన్ని నిజం చేసి చూపాడు. ఇంకా తన దాసుడైన ము'హమ్మద్‌కు సహాయం చేసాడు. ఇంకా అవిశ్వాసుల సమూహాన్ని తాను ఒంటరిగా ఓడించాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٢٦ - [١١] (متفق عليه) (٧٥٠/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِيْ أَوْفَى قَالَ: دَعَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَوْمَ الْأَحْزَابِ عَلَى الْمُشْرِكِيْنَ فَقَالَ: "اَللّٰهُمَّ مُنْزِلَ الْكِتَابِ سَرِيْعَ الْحِسَابِ. اَللّٰهُمَّ اهْزِمِ الْأَحْزَابَ اَللّٰهُمَّ اهْزِمْهُمْ وَزَلْزِلْهُمْ".

2426. (11) [2/750-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ అబీ అవ్ఫా (ర) కథనం: ప్రవక్త (స) అ'హ్'జాబ్ యుద్ధం నాడు అవిశ్వాసులను ఇలా శపించారు, "అల్లాహుమ్మ మున్‌జిలల్ కితాబి, సరీ'అల్ 'హిసాబి. అల్లాహుమ్మహ్‌జిమిల్ అ'హ్'జాబ, అల్లాహుమ్మహ్ 'జిమ్‌హుమ్ వ'జల్'జిల్‌హుమ్." - 'ఓ అల్లాహ్! గ్రంథాలను అవతరింపజేసేవాడా! త్వరగా లెక్క తీసుకునేవాడా! అవిశ్వాసులను ఓడించేవాడా! వారిని ఓడించు ఇంకా వారి పాదాలను అస్థిరతకు గురిచెయ్యి.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٢٧ - [١٢] (صحيح) (٧٥٠/٢)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ قَالَ: نَزَلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم عَلَى أَبِيْ فَقَرَّبْنَا إِلَيْهِ طَعَامًا وَّوَطْبَةً. فَأَكَلَ مِنْهَا ثُمَّ أُتِيَ بِتَمْرٍ فَكَانَ يَأْكُلُهُ وَيُلْقِيْ النَّوَى بَيْنَ إِصْبَعَيْهِ. وَيَجْمَعُ السَّبَابَةَ وَالْوُسْطَى وَفِيْ رِوَايَةٍ: فَجَعَلَ يُلْقِيْ النَّوَى عَلَى ظَهْرِ أصْبَعَيْهِ السُّبَابَةَ وَالْوُسْطَى. ثُمَّ أُتِيَ بِشَرَابٍ فَشَرِبَهُ فَقَالَ أَبِيْ وَأَخَذَ بِلِجَامِ دَابَّتِهِ: ادْعُ اللهَ لَنَا فَقَالَ: "اَللّٰهُمَّ بَارِكْ لَهُمْ فِيْمَا رَزَقْتَهُمْ وَاغْفِرْ لَهُمْ وَارْحَمْهُمْ". رَوَاهُ مُسْلِمٌ .

2427. (12) [2/750-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (ర) కథనం: ప్రవక్త (స) నా తండ్రిగారి వద్ద అతిథిగా వచ్చారు. మేము ప్రవక్త (స) ముందు భోజనం మరియు మలిదహ్ ఉంచాము. ప్రవక్త (స) వాటిలో నుండి ఆరగించారు. ఆ తరువాత ప్రవక్త (స) ముందు ఖర్జూరాలు ఉంచడం జరిగింది. ప్రవక్త (స) ఖర్జూరాలను తింటూ వాటి గింజలను రెండు వేళ్ళ మధ్య ఉంచి రెండు ప్రక్కల పారవేస్తూ ఉన్నారు. ఆ తరువాత ఆయనకు త్రాగటానికి నీళ్ళు ఇవ్వటం జరిగింది. ప్రవక్త (స) వాటిని త్రాగారు. ప్రవక్త (స) వెళ్ళసాగారు. అప్పుడు మా తండ్రిగారు ప్రవక్త (స) వాహనం యొక్క కళ్ళెం పట్టుకొని, ఓ అల్లాహ్ ప్రవక్తా! 'మా గురించి దు'ఆ చేయండి' అని విన్నవించు

٢٤٣٠ - [١٥] (لم تتم دراسته) (٧٥١/٢)

وَرَوَاهُ ابْنُ مَاجَهْ عَنِ ابْنِ عُمَرَ. وَقَالَ التِّرْمِذِيُّ هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَعَمْرُو بْنُ دِيْنَارٍ الرَّاوِيُّ لَيْسَ بِالْقَوِيِّ.

2430. (15) [2/751-అపరిశోధితం]

ఇబ్నె 'ఉమర్ (ర) కథనం. (ఇబ్నె మాజహ్). తిర్మిజి' దీన్ని ఏకోల్లేఖనం ('గరీబ్) అన్నారు, ఎందుకంటే 'అమ్రు బిన్ దీనార్ బలహీన కథకుడు.

٢٤٣١ - [١٦] (لم تتم دراسته) (٧٥١/٢)

وَعَنْ عُمَرَأَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ دَخَلَ السُّوْقَ فَقَالَ: "لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ يُحْيِي وَيُمِيْتُ وَهُوَ حَيٌّ لَا يَمُوْتُ بِيَدِهِ الْخَيْرُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيْرٌ". كَتَبَ اللهُ لَهُ أَلْفَ أَلْفَ حَسَنَةٍ. وَمَحَا عَنْهُ أَلْفَ أَلْفَ سَيِّئَةٍ. وَرَفَعَ لَهُ أَلْفَ أَلْفَ دَرَجَةٍ. وَّبَنَى لَهُ بَيْتًا فِيْ الْجَنَّةِ. رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهْ وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَفِيْ شَرْحِ السُّنَّةِ: "مَنْ قَالَ فِيْ سُوْقٍ جَامِعٍ يُبَاعُ فِيْهِ" بَدَلَ مَنْ "دَخَلَ السُّوْقَ ".

2431. (16) [2/751-అపరిశోధితం]

'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, బజారులో ప్రవేశించిన తర్వాత ఈ దు'ఆను పఠించిన వ్యక్తి కొరకు అల్లాహ్ (త) పది లక్షల పుణ్యాలు వ్రాస్తాడు. అదే విధంగా పది లక్షల పాపాలను తుడిచివేస్తాడు. అదేవిధంగా పదిలక్షల స్థానాలను ఉన్నతం చేస్తాడు. స్వర్గంలో అతని కొరకు ఒక భవనం నిర్మిస్తాడు. ఆ దు'ఆ ఇది, *''లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్దహు లాషరీక లహూ లహుల్ ముల్కు, వలహుల్ 'హమ్దు . యు'హ్యీ వయుమీతు వహువ 'హయ్యున్ లాయమూతు బియది హిల్ ఖైరు, వహువ అలాకుల్లి షయ్ఇన్ ఖదీర్.''* - 'అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరు. ఆయనకు ఎవరూ సాటిలేరు, రాజ్యం ఆయనదే, స్తోత్రాలన్నీ ఆయనకే, ఆయన జీవం పోస్తాడు, మరణం ప్రసాదిస్తాడు, ఆయన శాశ్వత సజీవుడు, ఆయనకు చావురాదు, మంచి ఆయన చేతుల్లోనే ఉంది. ఆయన సమస్త విషయాలపై అధికారం గల వాడు.' (తిర్మిజి'/ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

٢٤٣٢ - [١٧] (لم تتم دراسته) (٧٥٢/٢)

وَعَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: سَمِعَ النَّبِيُّ صلى الله عليه وسلم رَجُلًا يَدْعُوْ يَقُوْلُ: اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ تَمَامَ النِّعْمَةِ فَقَالَ: "أَيُّ شَيْءٍ

కున్నారు. ప్రవక్త (స) ఇలా దు'ఆ చేసారు, ''అల్లాహుమ్మ బారిక్ లహుమ్ ఫీమా ర'జఖ్తహుమ్ వ'గ్ఫిర్‌లహుమ్ వర్'హమ్‌హుమ్,'' - 'ఓ అల్లాహ్! వీరికి ప్రసాదించిన వాటిలో శుభం ప్రసాదించు, వారిని క్షమించు, వారిని కరుణించు.' (ముస్లిమ్)

రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٢٤٢٨ - [١٣] (لم تتم دراسته) (٧٥١/٢)

عَنْ طَلْحَةَ بْنِ عُبَيْدِ اللهِ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا رَأَى الْهِلَالَ قَالَ: "اَللّٰهُمَّ أَهِلَّهُ عَلَيْنَا بِالْأَمْنِ وَالْإِيْمَانِ وَالسَّلَامَةِ وَالْإِسْلَامِ رَبِّيْ وَرَبُّكَ اللهُ". رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ .

2428. (13) [2/751-అపరిశోధితం]

'తల్'హా బిన్ 'ఉబేదుల్లాహ్ (ర) కథనం: ప్రవక్త (స) మొదటితేదీ నెలవంకనుచూచి ఈ దు'ఆ పఠించే వారు.

''అల్లాహుమ్మ అహిల్లహు 'అలైనా బిల్ అమ్‌ని వల్ ఈమాని వస్సలామతి వల్ ఇస్లామి రబ్బీ వ రబ్బుకల్లాహ్.'' -'ఓ అల్లాహ్! మాకు శాంతి, విశ్వాసం, ప్రశాంతత, ఇస్లామ్‌ల చంద్రున్ని చూపించు. మరియు ఓ చంద్రుడా! నీకు నాకు ప్రభువు, ఆ అల్లాహ్‌యే.' (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

٢٤٢٩ - [١٤] (لم تتم دراسته) (٧٥١/٢)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ وَأَبِيْ هُرَيْرَةَ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا مِنْ رَجُلٍ رَأَى مُبْتَلَى فَقَالَ: اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ عَافَانِيْ مِمَّا ابْتَلَاكَ بِهِ وَفَضَّلَنِيْ عَلَى كَثِيْرٍ مِّمَّنْ خَلَقَ تَفْضِيْلًا إِلَّا لَمْ يُصِبْهُ ذَلِكَ الْبَلَاءُ كَائِنًا مَا كَانَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2429. (14) [2/751-అపరిశోధితం]

'ఉమర్, అబూ హురైరహ్ (ర)ల కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మీలో ఎవరైనా కష్టాల్లో ఉన్న వ్యక్తిని చూచి ఈ దు'ఆ పఠిస్తే, ఆ ఆపద, ప్రమాదం అతనికి ఎన్నడూ ఎదురు కావు. అది ఎటువంటి ఆపద అయినాసరే: ''అల్‌హమ్‌దులిల్లాహిల్లజీ' ఆఫానీ మిమ్మబ్‌తలాక బిహీ ఫ'ద్దలనీ అలా కసీరిమ్ మిమ్మన్ 'ఖలఖ తఫ్'దీలా'' - 'స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, ఆయనే నాకు, నిన్ను గురిచేసిన ఈ వ్యాధి నుండి రక్షించాడు, ఇంకా తన అనేక సృష్టితాలపై నాకు ప్రాధాన్యత ఇచ్చాడు.' (తిర్మిజి')

تَمَامُ النِّعْمَةِ؟ "قَالَ: دَعْوَةٌ أَرْجُوْ بِهَا خَيْرًا. فَقَالَ: "إِنَّ مِنْ تَمَامَ النِّعْمَةِ دُخُوْلَ الْجَنَّةِ وَالْفَوْزَ مِنَ النَّارِ". وَسَمِعَ رَجُلًا يَقُوْلُ: يَا ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ فَقَالَ: "قَدْ اسْتُجِيْبَ لَكَ فَسَلْ". وَسَمِعَ النَّبِيُّ صلى الله عليه وسلم رَجُلًا وَهُوَ يَقُوْلُ: اَللّٰهُمَّ إِنِّي أَسْأَلُكَ الصَّبْرَ فَقَالَ: "سَأَلْتَ اللهَ الْبَلَاءَ فَاسْأَلْهُ الْعَافِيَةَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2432. (17) [2/752-అపరిశోధితం]

ము'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక వ్యక్తిని ఈ దు'ఆ పఠిస్తూ ఉండగా విన్నారు, "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక తమామన్నె'మతి" - 'ఓ అల్లాహ్! నేను నిన్ను నీ అనుగ్రహాలన్నిటినీ కోరుతున్నాను.' ప్రవక్త (స)ను ఆ వ్యక్తిని, 'అనుగ్రహాలన్నీ అంటే అర్థం ఏమిటి? ' అని ప్రశ్నించారు. ఆ వ్యక్తి, 'ఈ దు'ఆ, దీనిద్వారా మంచిని ఆశిస్తున్నాను,' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త(స) అనుగ్రహమంతా అంటే స్వర్గంలోనికి ప్రవేశించడం, నరకం నుండి తప్పించుకోవటం అన్నిటికంటే గొప్ప అనుగ్రహం ఇదే,' అని అన్నారు.

ప్రవక్త (స) మరో వ్యక్తిని 'యా జ'ల్ జలాలివల్ ఇక్రామ్' అని అంటూ ఉండగా విన్నారు. అంటే ఓ గౌరవోన్నతులు గలవాడా! ప్రవక్త (స) "మరయితే నీ విన్నపము తప్ప కుండా స్వీకరించబడుతుంది, నువ్వు అడుగుతూ పో," అని అన్నారు.

ప్రవక్త (స) ఒక వ్యక్తిని, "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకస్సబ్ర," అంటే ఓ అల్లాహ్ నాకు సహించే భాగ్యం ప్రసాదించు అని ప్రార్థిస్తూ ఉండగా విన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'నువ్వు కష్టాన్ని, ఆపదల్ని గురించి అర్థిస్తున్నావు, నువ్వు క్షేమాన్ని అర్థించు,' అని అన్నారు. (తిర్మిజి')

٢٤٣٣ - [١٨] (صحيح) (٧٥٢/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ جَلَسَ مَجْلِسًا فَكَثُرَ فِيْهِ لَغَطُهُ. فَقَالَ قَبْلَ أَنْ يَقُوْمَ: "سُبْحَانَكَ اَللّٰهُمَّ وَبِحَمْدِكَ أَشْهَدُ أَنْ لَّا إِلَهَ إِلَّا أَنْتَ أَسْتَغْفِرُكَ وَأَتُوْبُ إِلَيْكَ" إِلَّا غُفِرَ لَهُ مَا كَانَ فِيْ مَجْلِسِهِ ذَلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2433. (18) [2/752-దృఢం]

అబూహురైరహ్ (ర) కథనం, ప్రవక్త (స) ప్రవచనం: అసహజ వచనాలుగల, వ్యర్థ మాటల సభలో కూర్చొని, ఆ సభ నుండి లేచినపుడు ఒకవేళ ఈ దు'ఆ పఠిస్తే ఆ సభలో జరిగిన పాపాలన్నీ తొలగిపోతాయి. అంటే క్షమించ బడతాయి. "సుబ్'హానకల్లాహుమ్మ వబి'హమ్దిక అష్హదు అల్లాయిలాహ ఇల్లా అన్త అస్త'గ్ఫిరుక అతూబు ఇలైక" - 'ఓ అల్లాహ్ మేము నీ పరిశుద్ధతను స్తుతిస్తున్నాము, నీ గొప్పతనాన్ని స్మరిస్తున్నాము, నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరని సాక్ష్యం ఇస్తున్నాము, నిన్నే క్షమాపణ వేడుకుంటున్నాము. ఇంకా నీ వైపు మరలుతున్నాము. (బైహఖీ-ద'అవాతిల్ కబీర్, తిర్మిజి')

٢٤٣٤ - [١٩] (لم تتم دراسته) (٧٥٢/٢)

وَعَنْ عَلِيٍّ: أَنَّهُ أُتِيَ بِدَابَّةٍ لِيَرْكَبَهَا فَلَمَّا وَضَعَ رِجْلَهُ فِيْ الرِّكَابِ قَالَ: بِسْمِ اللهِ فَلَمَّا اسْتَوَى عَلَى ظَهْرِهَا قَالَ: اَلْحَمْدُ لِلّٰهِ ثُمَّ قَالَ: (سُبْحَانَ الَّذِيْ سَخَّرَ لَنَا هَذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِيْنَ وَإِنَّا إِلَى رَبِّنَا لَمُنْقَلِبُوْنَ، ٤٣: ١٣) ثُمَّ قَالَ: اَلْحَمْدُ لِلّٰهِ ثَلَاثًا وَاللهُ أَكْبَرُ ثَلَاثًا. سُبْحَانَكَ إِنِّي ظَلَمْتُ نَفْسِيْ فَاغْفِرْ لِيْ فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوْبَ إِلَّا أَنْتَ. ثُمَّ ضَحِكَ. فَقِيْلَ: مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ يا أَمِيْرَ الْمُؤْمِنِيْنَ؟ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم صَنَعَ كَمَا صَنَعْتُ ثُمَّ ضَحِكَ. فَقُلْتُ: مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "إِنَّ رَبَّكَ لَيَعْجَبُ مِنْ عَبْدِهِ إِذَا قَالَ: رَبِّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ. يَقُوْلُ: يَعْلَمُ أَنَّهُ لَا يَغْفِرُ الذُّنُوْبَ غَيْرِيْ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُد.

2434. (19) [2/752-అపరిశోధితం]

'అలీ (ర) వాహనంగా ఒక జంతువును తీసుకు రావడం జరిగింది. అలీ (ర) దానిపై ఎక్కి రికాబ్‌లో కాళ్ళుపెట్టి *'బిస్మిల్లాహ్'* అని పఠించారు. నిదానంగా వీపుపై కూర్చున్న తర్వాత, *'అల్'హమ్దులిల్లాహ్'* అన్నారు. ఆ తర్వాత ఈ దు'ఆ పఠించారు, "సుబ్'హానల్లజీ స'ఖ్ఖరలనా హాజ' వమాకున్నా లహు ము'ఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్." (అజ్జు'ఖ్రుఫ్, **43:13**) - 'ఆయన పరిశుద్ధుడు, ఆయనే దీన్ని మా కొరకు ఏర్పాటు చేసాడు. లేకపోతే దాన్ని మనం అధీనంలో చేసుకునే శక్తి మనకెక్కడిది. మనం మన ప్రభువు వైపునకు మరలేవారమే.' ఆ తరువాత మళ్ళీ మూడుసార్లు *అల్'హమ్దులిల్లాహ్*, మూడుసార్లు *అల్లాహు అక్బర్* అని పలికి, ఆ తరువాత, *"సుబ్'హానక ఇన్నీ జ'లమ్తు నఫ్సీ ఫ'గ్ఫిర్లీ ఫఇన్నహు లాయ'గ్ఫిరుజ్జు'నూబ ఇల్లా అన్త"*

- 'ఓ నా ప్రభూ నీవు పరిశుద్ధుడవు, నాపై నేను అన్యాయం చేసుకున్నాను. నన్ను క్షమించు, ఎందు కంటే నీవే క్షమించేవాడవు.'

ఆ తరువాత 'అలీ (ర) నవ్వసాగారు. ఆయన్ను ఓ నాయకుడా! మీరెందుకు నవ్వుతున్నారని ప్రశ్నించడం జరిగింది. దానికి 'అలీ (ర) సమాధాన మిస్తూ ప్రవక్త (స)ను కూడా ఇలాగే చేస్తుండగా చూచాను. అందువల్ల నేను కూడా అలాగే చేసాను. నేను ప్రవక్త (స) ను మీలాగే ఎందుకు నవ్వారని అడిగాను. దానికి ప్రవక్త (స), "అల్లాహ్ (త) తన దాసుని పట్ల సంతోషిస్తాడు. దాసుడు ఇలా పలికినపుడు, "రబ్బిగ్‌ఫిర్‌లీ జు'నూబీ" - 'ఓ నా ప్రభూ! నా పాపాలను క్షమించు.' అల్లాహ్ తప్ప తనను ఎవరూ క్షమించలేరని దాసునికి తెలుసున్న మాట అని అంటాడు. (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్)

٢٤٣٥ - [٢٠] (صحيح) (٧٥٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا وَدَّعَ رَجُلًا أَخَذَ بِيَدِهِ فَلَا يَدَعُهَا حَتَّى يَكُوْنَ الرَّجُلُ هُوَ يَدَعُ يَدَ النَّبِيِّ صلى الله عليه وسلم وَيَقُوْلُ: "أَسْتَوْدِعُ اللهَ دِيْنَكَ وَأَمَانَتَكَ وَآخِرَ عَمَلِكَ".

وَفِيْ رِوَايَةٍ "خَوَاتِيْمَ عَمَلِكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ. وَفِيْ رِوَايَتِهِمَا لَمْ يُذْكَرْ: "وَآخِرَ عَمَلِكَ".

2435. (20) [2/753-దృఢం]

'అబ్దుల్లా బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ఎవరినైనా వీడ్కోలు పలికినపుడు ఆత్మీయతతో అతని చేయి పట్టు కుంటారు. తాను స్వయంగా అతని చేతిని వదలరు. చివరికి ఆ వ్యక్తి వెళ్ళగోరుతూ తన చేతిని విడిపించుకుంటాడు. వీడ్కోలు పలికినపుడు ఈ దు'ఆను పఠిస్తారు. "అస్తౌదిఉల్లాహ దీనక వ అమానతక వ ఆఖిర అమలిక" - 'నీ ధర్మాన్ని, నీ అమానతును, నీ చివరి ఆచరణను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను.'

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది, " 'ఖవాతీము అమలిక" - 'నీ చివరి ఆచరణలు' అని ఉంది.[80] (తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٤٣٦ - [٢١] (صحيح) (٧٥٣/٢)

وَعَنْ عَبْدِ اللهِ الْخِطْمِيِّ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا أَرَادَ أَنْ يَسْتَوْدِعَ الْجَيْشَ قَالَ: "أَسْتَوْدِعُ اللهَ دِيْنَكُمْ وَأَمَانَتَكُمْ وَخَوَاتِيْمَ أَعْمَالِكُمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2436. (21) [2/753-దృఢం]

'అబ్దుల్లాహ్ 'ఖ'త్‌మియ్యి (ర) కథనం: ప్రవక్త (స) సైన్యాన్ని పంపినపుడు ఈ దు'ఆను పఠించేవారు. "అస్‌తౌది 'ఉల్లాహ దీనకుమ్ వ అమానతకుమ్ వ 'ఖవాతీమ ఆమా లికుమ్" - 'నేను మీ ధర్మాన్ని, మీ అమానతులను, మీ చివరి ఆచరణలను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను.' (అబూ దావూద్)

٢٤٣٧ - [٢٢] (لم تتم دراسته) (٧٥٣/٢)

وَعَنْ أَنَسٍ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أُرِيْدُ سَفَرًا فَزَوِّدْنِيْ فَقَالَ: "زَوَّدَكَ اللهُ التَّقْوَى". قَالَ: زِدْنِيْ قَالَ: "وَغَفَرَ ذَنْبَكَ". قَالَ: زِدْنِيْ بِأَبِيْ أَنْتَ وَأُمِّيْ قَالَ: "وَيَسَّرَ لَكَ الْخَيْرَ حَيْثُمَا كُنْتَ". رَوَاهُ التِّرْمِذِيُّ. وَقَالَ: هَذَا حَدِيْثٌ حَسَنٌ غَرِيْبٌ.

2437. (22) [2/753-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను ప్రయాణంలో వెళ్ళాలను కుంటున్నాను, తమరు నాకు ప్రయాణ సామగ్రి ఇవ్వండి అంటే నా గురించి దు'ఆ చేయండి" అని విన్నవించుకున్నాడు. ప్రవక్త (స) " *జవ్వదకల్లా హుత్తఖ్వా* " - 'అల్లాహ్ (త) నీకు దైవభీతిని, దైవభక్తిని ప్రసాదించుగాక!' అని దీవించారు. ఆ వ్యక్తి మరి కాస్త దు'ఆ చేయండి ప్రవక్తా! అని విన్నవించుకున్నాడు. ప్రవక్త (స) "వ'గఫరజ'మ్‌బక" -'అల్లాహ్ నీ పాపాలను క్షమించుగాక!' అని అన్నారు. ఆ వ్యక్తి, 'నా తల్లి దండ్రులు మీ త్యాగంకాను మరికొంత దు'ఆ చేయండి,' అని అన్నాడు. ప్రవక్త (స) "యస్సరలకల్ ఖైరహైసు మా కున్‌త" - 'నీ వెక్కడ ఉన్నా, అల్లాహ్ (త) మంచిని నీ కొరకు సులభతరం చేయుగాక!' అని దీవించారు. (తిర్మిజి' / ప్రామాణికం, ఏకోల్లేఖనం)

---

80) వివరణ-2435: ఈ 'హదీసు' వల్ల తెలిసిన విషయం ఏమి టంటే అతిథిని వీడ్కోలు పలికినపుడు అతిథి చేతిని వీడ్కోలు పలుకుతూ ఆప్యాయత, ప్రేమతో పట్టుకోవాలి. తాను స్వయంగా వదలరాదు. వీడ్కోలు పలుకుతూ ఈ దు'ఆను పఠించాలి.

ఇబ్లీసు మరియు వాడి సంతానం చెడు నుండి నీ శరణు కోరు తున్నాను." (అబూ దావూద్)

٢٤٤٠ - [٢٥] (لم تتم دراسته) (٧٥٤/٢)

وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا غَزَا قَالَ: "اَللّٰهُمَّ أَنْتَ عَضُدِيْ وَنَصِيْرِيْ بِكَ أَحُوْلُ وَبِكَ أَصُوْلُ وَبِكَ أُقَاتِلُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ .

2440. (25) [2/754-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) జిహాద్‌కు బయలు దేరితే ఈ దు'ఆ పఠిస్తారు,

"అల్లాహుమ్మ అన్‌త 'అ'దుదీ వ న'సీరీ బిక అ'హూలు వబిక అ'సూలు వబిక ఉఖాతిలు." - 'ఓ అల్లాహ్‌! నీవే నా కండబలానివి, సహాయకుడివీను, నీ శక్తివల్లే తిరుగుతున్నాను, నడుస్తున్నాను. నీ శక్తివల్లే దాడిచేస్తున్నాను. ఇంకా నీ సహవాసంతోనే జిహాద్‌ చేస్తున్నాను.' (తిర్మిజి', అబూ దావూద్)

٢٤٤١ - [٢٦] (لم تتم دراسته) (٧٥٤/٢)

وَعَنْ أَبِيْ مُوْسَى: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا خَافَ قَوْمًا قَالَ: "اَللّٰهُمَّ إِنَّا نَجْعَلُكَ فِيْ نُحُوْرِهِمْ وَنَعُوْذُ بِكَ مِنْ شُرُوْرِهِمْ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

2441. (26) [2/754-అపరిశోధితం]

అబూ మూసా (ర) కథనం: ప్రవక్త (స) ఎప్పుడైనా ఏ జాతికైనా భయపడితే ఈ దు'ఆ పఠించేవారు, "*అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుక ఫీను'హూరిహిమ్‌ వన ఊజుబిక మిన్‌ షురూరిహిమ్‌*" - 'ఓ అల్లాహ్‌! ఆ శత్రువులకు వ్యతిరేకంగా నిన్ను పెడుతున్నాము. వారి చెడు నుండి నీ శరణు కోరుతున్నాము.' (అ'హ్మద్‌, అబూ దావూద్‌)

٢٤٤٢ - [٢٧] (صحيح) (٧٥٤/٢)

وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا خَرَجَ مِنْ بَيْتِهِ قَالَ: "بِسْمِ اللهِ تَوَكَّلْتُ عَلَى اللهِ. اَللّٰهُمَّ إِنَّا نَعُوْذُ بِكَ مِنْ أَنْ نَزِلَّ. أَوْ نَضِلَّ أَوْ نَظْلِمَ أَوْ نُظْلَمَ أَوْ نَجْهَلَ أَوْ يُجْهَلَ عَلَيْنَا". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَالنَّسَائِيُّ. وَقَالَ التِّرْمِذِيُّ : هٰذَا حَدِيْثٌ حَسَنٌ صَحِيْحٌ

وَفِيْ رِوَايَةِ أَبِيْ دَاوُدَ وَابْنُ مَاجَهُ قَالَتْ أُمِّ سَلَمَةَ: مَا خَرَجَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم مِنْ بَيْتِيْ قَطُّ إِلَّا رَفَعَ طَرْفَهُ إِلَى السَّمَاءِ فَقَالَ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ أَنْ أَضِلَّ أَوْ أَضَلَّ أَوْ أَظْلِمَ أَوْ أُظْلَمَ أَوْ أَجْهَلَ أَوْ يُجْهَلَ عَلَيَّ".

٢٤٣٨ - [٢٣] (لم تتم دراسته) (٧٥٣/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: إِنَّ رَجُلًا قَالَ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ أُرِيْدُ أَنْ أُسَافِرَ فَأَوْصِنِيْ قَالَ: "عَلَيْكَ بِتَقْوَى اللهِ وَالتَّكْبِيْرِ عَلَى كُلِّ شَرَفٍ". قَالَ: فَلَمَّا وَلَّى الرَّجُلُ قَالَ: "اَللّٰهُمَّ اَطْوِ لَهُ الْبُعْدَ وَهَوِّنْ عَلَيْهِ السَّفَرَ". رَوَاهُ التِّرْمِذِيُّ.

2438. (23) [2/753-అపరిశోధితం]

అబూ హురైరహ్‌ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, 'నేను ప్రయాణానికి వెళ్ళాలను కుంటున్నాను. నాకు హితబోధ చేయండి,' అని అన్నాడు. ప్రవక్త (స), "దైవభీతిని అవలంబించు, నీవు ఎక్కడున్నా దైవభీతితో ఉండు, ఇంకా ప్రతి ఎత్తుగా ఉండే ప్రాంతంలో '*అల్లాహు అక్బర్‌* ' అని పలుకు, " అని అన్నారు. అతడు వెను తిరిగి వెళ్ళినపుడు ప్రవక్త (స) అతని గురించి ఈ దు'ఆ చేసారు, "అల్లాహుమ్మ అ'త్‌వి లహుల్‌ బు'అద, వ'హవ్విన్‌ అలైహిస్సఫర" - 'ఓ నా ప్రభూ! ఇతని దూరాన్ని చుట్టి వేయి, ఇతని ప్రయాణాన్ని సులభతరం చేయి.' (తిర్మిజి')

٢٤٣٩ - [٢٤] (لم تتم دراسته) (٧٥٣/٢)

وَعَنِ ابْنِ عُمَرَقَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَافَرَ فَأَقْبَلَ اللَّيْلُ قَالَ: "يَا أَرْضُ رَبِّيْ وَرَبُّكِ اللهُ أَعُوْذُ بِاللهِ مِنْ شَرِّكِ وَشَرِّ مَا فِيْكِ وَشَرِّ مَا خُلِقَ فِيْكِ وَشَرِّ مَا يَدُبُّ عَلَيْكِ وَأَعُوْذُ بِاللهِ مِنْ أَسَدٍ وَأَسْوَدَ وَمِنَ الْحَيَّةِ وَالْعَقْرَبِ وَمِنْ شَرِّ سَاكِنِ الْبَلَدِ وَمِنْ شَرِّ وَّالِدٍ وَمَا وَلَدَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2439. (24) [2/753-అపరిశోధితం]

ఇబ్నె 'ఉమర్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రయాణంలో రాత్రయితే ఈ దు'ఆ పఠించేవారు, "యా అర్'దు రబ్బీ వరబ్బుకిల్లాహు అ'ఊజుబిల్లాహి మిన్‌షర్రికి వషర్రిమా ఫీకి వషర్రిమా 'ఖులిఖ ఫీకి వషర్రిమా యుదిబ్బు అలైకి వ అ'ఊజు'బిల్లాహి మిన్‌ అసదిన్‌ వఅస్వద వ మినల్‌ 'హయ్యతి వల్‌ 'అఖ్‌రబి వమిన్‌ షర్రి సాకినిల్‌ బలది వమిన్‌ వాలిదివ్వ మా వలద." - 'ఓ నేల! నీకు నాకు ప్రభువు అల్లాహ్‌ ఒక్కడే. నీ చెడు నుండి నీలో ఉన్న చెడు నుండి, నీలో ఉన్న దాన్ని చెడు నుండి, నీ పైన నడిచేవాని చెడు నుండి నేను అల్లాహ్‌ను శరణు కోరుతున్నాను. సింహం మరియు నల్లసర్పం నుండి, తేలు నుండి ఈ భూమిపై ఉన్నవాళ్ళ చెడు నుండి,

2442. (27) [2/754-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇంటి నుండి బయటకు వెళ్ళినపుడు ఈ దు'ఆ పఠించేవారు, "బిస్మిల్లాహి తవక్కల్తు 'అలల్లాహి, అల్లాహుమ్మ ఇన్నా న'ఊజుబిక మిన్ అన్ న'జిల్ల అన్న'జిల్ల అవ్ న"జ్లిమ అవ్ను"జ్లమ అవ్ నజ్'హల అవ్ యుజ్'హల అలైనా." - 'అల్లాహ్ పేరుతో బయలుదేరు తున్నాను. ఇంకా అల్లాహ్నే నమ్ముకున్నాను, ఓ అల్లాహ్! జారిపోవడం నుండి, మార్గభ్రష్టతకు గురి కావటం నుండి, ఇతరులకు అన్యాయం చేయటా న్నుండి, మాకు అన్యాయం జరగటాన్నుండి, తెలివి తక్కువ పదాలు పలక టాన్నుండి మేము తెలివి తక్కువ తనానికి గురికావటా న్నుండి, నీ శరణు కోరుతున్నాను.' (తిర్మిజి', అ'హ్మద్, నసాయి')

మరియు అబూ దావూద్ మరియు ఇబ్నె మాజహ్ ఉల్లేఖ నంలో ఇలా ఉంది, "ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త (స) ను ఇంటి నుండి బయటకు వెళ్ళినపుడు ఆకాశం వైపు చూస్తూ ఈ దు'ఆను పఠిస్తారు, "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక అన్అ'దిల్ల అవ్ఉ'దల్ల అవ్ అ"జ్లమ అవ్ ఉ"జ్లిమ అవ్ అజ్ హిల అవ్ యుజ్హల 'అలయ్య." - 'ఓ అల్లాహ్ నేను ఇతరులను మార్గ భ్రష్టతకు గురిచేయటా న్నుండి, మేము అపమార్గానికి గురిచేయబడటాన్నుండి లేదా మేము అన్యాయం చేయటాన్నుండి, లేదా మేము అన్యాయం చేయబడటాన్నుండి లేదా అనుచిత మాటలు పలకటం నుండి లేదా మాపై అనుచిత మాటలు పలకబడటం నుండి, నీ శరణు కోరుతున్నాను." (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٤٤٣ - [٢٨] (لم تتم دراسته) (٧٥٥/٢)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا خَرَجَ الرَّجُلُ مِنْ بَيْتِهِ فَقَالَ: "بِسْمِ اللهِ تَوَكَّلْتُ عَلَى اللهِ لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ". يُقَالُ لَهُ حِيْنَئِذٍ هُدِيْتَ وَكُفِيْتَ وَوُقِيْتَ فَيَتَنَحَّى لَهُ الشَّيْطَانُ. وَيَقُوْلُ شَيْطَانٌ آخَرُ: كَيْفَ لَكَ بِرَجُلٍ قَدْ هُدِيَ وَكُفِيَ وَوُقِيَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَرَوَى التِّرْمِذِيُّ إِلَى قَوْلِهِ: "الشَّيْطَانُ".

2443. (28) [2/755-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరైనా ఇంటి నుండి బయలుదేరి ఈ దు'ఆను పఠిస్తే, దానికి సమాధానంగా, "నీకు రుజుమార్గం ఇవ్వబడింది, నీకు ఇది సరిపోతుంది, నీవు క్షేమంగా ఉన్నావు" అదివిని షై'తాన్ అక్కడినుండి తొలగిపోతాడు. మరో షై'తాన్ మొదటి షై'తాన్తో, "అతనికి రుజుమార్గం చూప బడింది, అతన్ని రక్షణలోకి తీసుకోబడింది, అతన్ని కనిపెట్టడం జరిగింది. మరి ఇప్పుడు ఎలా అతనిపై పట్టుసాధిస్తావు," అని అంటాడు. ఆ దు'ఆ ఇది, "*బిస్మిల్లాహి తవక్కల్తు అలల్లాహి లాహౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాహ్* "- 'అల్లాహ్ పేరుతో నేను బయలు దేరు తున్నాను. ఇంకా నేను అల్లాహ్నే నమ్ము కున్నాను. పాపాలకు దూరంగా ఉండే శక్తి, సత్కార్యాలు చేసే శక్తి కేవలం అల్లాహ్ సహాయంవల్లే లభిస్తుంది.' (అబూ దావూద్, తిర్మిజి')

٢٤٤٤ - [٢٩] (لم تتم دراسته) (٧٥٥/٢)

وَعَنْ أَبِيْ مَالِكٍ الْأَشْعَرِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: إِذَا وَلَجَ الرَّجُلُ بَيْتَهُ فَلْيَقُلْ: "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ خَيْرَ الْمَوْلِجِ وَخَيْرَ الْمَخْرَجِ بِسْمِ اللهِ وَلَجْنَا وَعَلَى اللهِ رَبِّنَا تَوَكَّلْنَا ثُمَّ لِيُسَلِّمْ عَلَى أَهْلِهِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2444. (29) [2/755-అపరిశోధితం]

అబూ మాలిక్ అష్'అరీ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, తమ ఇంట్లో ప్రవేశించిన వారు ఈ దు'ఆ పఠించి సలామ్ చేయాలి. "అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైరల్మౌలిజి వ ఖైరల్ మఖ్రజి, బిస్మిల్లాహి వలజ్నా వ అలల్లాహి రబ్బినా తవక్కల్నా." - 'ఓ అల్లాహ్! నేను నిన్ను ఇంట్లో ప్రవేశించే శుభాన్ని అర్థిస్తున్నాను. ఇంట్లోనుండి బయటకువచ్చే శుభాన్ని అర్థిస్తున్నాను. అల్లాహ్ పేరుతో ప్రవేశించాము. మా ప్రభువునే నమ్ముకున్నాము.' (అబూ దావూద్)

٢٤٤٥ - [٣٠] (صحيح) (٧٥٥/٢)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ إِذَا رَفَّأَ الْإِنْسَانَ إِذَا تَزَوَّجَ قَالَ: "بَارَكَ اللهُ لَكَ وَبَارَكَ عَلَيْكُمَا وَجَمَعَ بَيْنَكُمَا فِيْ خَيْرٍ". رَوَاهُ أَحْمَدُ وَالتِّرْمِذِيُّ وَأَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهْ.

2445. (30) [2/755-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) నూతన వధూ వరులకు ఇలా ఆశీర్వదించేవారు,

"బారకల్లాహులక వబారక 'అలైకుమా వజమ'అ బైనకుమా ఫీ 'ఖైరిన్" - 'అల్లాహ్ (త) మీపై శుభాన్ని

అవతరింపజేయు గాక! ఇంకా మీ ఇద్దరి మధ్య మంచిలో ఐక్యతగా ఉండే భాగ్యం ప్రసాదించు గాక!' (అ'హ్మద్, తిర్మిజి', అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٤٤٦ - [٣١] (حسن) (٧٥٥/٢)

وَعَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: إِذَا تَزَوَّجَ أَحَدُكُمْ امْرَأَةً أَوِ اشْتَرَى خَادِمًا فَلْيَقُلْ "اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ خَيْرَهَا وَخَيْرَ مَا جَبَلْتَهَا عَلَيْهِ وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّهَا وَشَرِّ مَا جَبَلْتَهَا عَلَيْهِ."

وَإِذَا اشْتَرَى بَعِيْرًا فَلْيَأْخُذْ بِذَرْوَةِ سَنَامِهِ وَلْيَقُلْ مِثْلَ ذَلِكَ.

وَفِيْ رِوَايَةٍ فِيْ الْمَرْأَةِ وَالْخَادِمِ: "ثُمَّ لْيَأْخُذْ بِنَاصِيَتِهَا وَلْيَدْعُ بِالْبَرَكَةِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ .

2446. (31) [2/755-ప్రామాణికం]

'అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి తాతల ద్వారా కథనం, "ప్రవక్త (స) ప్రవచనం, "మీరు స్త్రీతో వివాహం చేసుకున్నా, బానిసను కొన్నా ఈ దు'ఆ పఠించాలి,

"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక 'ఖైరహా వ 'ఖైరమా జబల్తహా 'అలైహి వ అ'ఊజుబిక మిన్షర్రిహా వ షర్రిమా జబల్తహా 'అలైహి." - 'ఓఅల్లాహ్ నేను నిన్ను దాని శుభాన్ని కోరుకుంటున్నాను. నీవు దేనిపై సృష్టించావో దాని శుభాన్ని కోరుకుంటున్నాను. దాని చెడునుండి నేను శరణు కోరు తున్నాను. ఇంకా దేనిపై సృష్టించావో దాని చెడు నుండి శరణు కోరుతున్నాను.'

ఒంటెను గానీ ఏదైనా జంతువును గానీ కొంటే దాని మూపురాన్ని, నుదురును పట్టుకొని ఈ దు'ఆను పఠించాలి. (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٢٤٤٧ - [٣٢] (لم تتم دراسته) (٧٥٦/٢)

وَعَنْ أَبِيْ بَكْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: دَعْوَاتُ الْمَكْرُوْبِ: "اَللّٰهُمَّ رَحْمَتَكَ أَرْجُوْ فَلَا تَكِلْنِيْ إِلَى نَفْسِيْ طَرْفَةَ عَيْنٍ وَأَصْلِحْ لِيْ شَأْنِيْ كُلَّهُ لَا إِلَهَ إِلَّا أَنْتَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ

2447. (32) [2/756-అపరిశోధితం]

అబూ బక్రహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ఆందోళనకు, అశాంతికి ఈ దు'ఆను పఠించాలి, "అల్లాహుమ్మ ర'హ్మతక అర్జూ ఫలాతకిల్నీ ఇలా నఫ్సీ తర్ఫత ఐనిన్ వఅస్లి'హ్లీ షానీ కుల్లహూ లాఇలాహ ఇల్లా అంత." - 'ఓ నా ప్రభూ! నేను నీ కారుణ్యాన్ని అర్థిస్తున్నాను. ఒక్క ఘడియ కూడా నన్ను నా అంతరాత్మ వైపు విడిచి పెట్టకు. నా పనులన్నిటినీ పరిష్కరించు. నీవు తప్ప ఆరాధనకు అర్హులు ఎవ్వరూ లేరు.' (అబూ దావూద్)

٢٤٤٨ - [٣٣] (لم تتم دراسته) (٧٥٦/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: قَالَ رَجُلٌ: هُمُوْم لَزِمَتْنِيْ وَدُيُوْنٌ يَا رَسُوْلَ اللهِ قَالَ: "أَفَلَا أُعَلِّمُكَ كَلَامًا إِذَا قُلْتَهُ أَذْهَبَ اللهُ هَمَّكَ وَقَضَى عَنْكَ دَيْنَكَ؟" قَالَ: قُلْتُ: بَلَى قَالَ: "قُلْ إِذَا أَصْبَحْتَ وَإِذَا أَمْسَيْتَ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحُزْنِ. وَأَعُوْذُ بِكَ مِنْ العجزي و الكسلي و أعوذبك من البخلي و الجيني و أعوذبك من غَلَبَةِ الدَّيْنِ. وَقَهْرِ الرِّجَالِ". قَالَ: فَفَعَلْتُ ذَلِكَ. فَأَذْهَبَ اللهُ هَمِّيْ وَقَضَى عَنِيْ دَيْنِيْ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2448. (33) [2/756-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు ఒక వ్యక్తి వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను చాలా దుఃఖ విచారాల్లో ఉన్నాను. అప్పులతో అలమ టిస్తున్నాను. తీర్చటానికి మార్గమేదీ కనబడ్డం లేదు. కనుక నేను చాలా కష్టాల్లో ఉన్నాను,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స) 'నేను నీకు ఒక దు'ఆ నేర్పిస్తాను. నువ్వు దాన్ని ఉదయం సాయంత్రం పఠించు. అల్లాహ్ (త) నీ కష్టాలను, దుఃఖాన్ని దూరం చేస్తాడు, నీ అప్పును కూడా తీర్చివేస్తాడు,' అని అన్నారు. దానికి ఆ వ్యక్తి, 'అలాగే ఓప్రవక్తా! మీరు నాకు చూపెట్టండి,' అని అన్నాడు. ప్రవక్త (స), 'నువ్వు ఉదయం సాయంత్రం ఈ దు'ఆను పఠించు,' అన్నారు. ఆ దు'ఆ ఇది: "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక మినల్ హమ్మి వల్ 'హుజ్ని, వ అ'ఊజుబిక మినల్ 'అజ్'జి వల్ కసలి, వ అ'ఊజుబిక మినల్ బు'ఖ్లి వల్ జుబ్ని, వ అ'ఊజుబిక మిన్ 'గలబతిద్దైని వ ఖహ్రిర్రిజాల్." - ' ఓ నా ప్రభూ! దుఖం నుండి, విచారం నుండి నేను నీ శరణుకోరు తున్నాను, ఓ నా ప్రభూ! లొంగు బాటు నుండి, అలసత్వం నుండి నేను నీ శరణు కోరు తున్నాను, పిరికితనం నుండి, పిసినారితనం నుండి నేను నీ శరణు కోరుతున్నాను, అప్పుల ఆధిక్యత నుండి, ప్రజల వత్తిడి నుండి నేను నీ శరణు కోరుతున్నాను.'

'ఆ వ్యక్తి కథనం, "నేను ప్రవక్త (స) హితబోధ ప్రకారం ఆచరించాను. ఈ దు'ఆ చదువుతూఉన్నాను. అల్లాహ్ (త) నా దుఃఖాన్ని, విచారాన్ని దూరం చేసాడు." నా అప్పును కూడా తీర్చివేసాడు. (అబూ దావూద్)

٢٤٤٩ - [٣٤] (لم تتم دراسته) (٧٥٦/٢)

وَعَنْ عَلِيٍّ: أَنَّهُ جَاءَهُ مَكَاتِبٌ فَقَالَ: إِنِّيْ عَجِزْتُ عَنْ كِتَابِيْ فَأَعِنِّيْ قَالَ: أَلَا أُعَلِّمُكَ كَلِمَاتٍ عَلَّمَنِيْهِنَّ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم لَوْ كَانَ عَلَيْكَ مِثْلُ جَبَلٍ كَبِيْرٍ دَيْنًا أَدَّاهُ اللهُ عَنْكَ. قُلْ: "اَللّٰهُمَّ اكْفِنِيْ بِحَلَالِكَ عَنْ حَرَامِكَ وَأَغْنِنِيْ بِفَضْلِكَ عَمَّنْ سِوَاكَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَالْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ وَسَنَذْكُرُ حَدِيْثَ جَابِرٍ: "إِذَا سَمِعْتُمْ نُبَاحَ الْكِلَابِ" فِيْ بَابِ "تَغْطِيَةِ الْأَوَانِيْ" إِنْ شَاءَ اللهُ تَعَالٰى.

2449. (34) [2/756-అపరిశోధితం]

'అలీ (ర) కథనం: అతని వద్దకు ఒక ముకాతబ్ బానిస వచ్చి, "నేను ఒప్పంద ధనాన్ని ఇవ్వలేక పోతున్నాను. చాలా కష్టంగా ఉంది. నాకు సహాయం చేయండి." అని అన్నాడు. అప్పుడు 'అలీ (ర) నేను నీకు కొన్ని వచనాలు చూపెట్టనా? ప్రవక్త (స) నాకు వీటిని తెలిపారు, ఒకవేళ నీపై పెద్ద కొండంత అప్పు ఉన్నా, అల్లాహ్ (త) దాన్ని తీర్చివేస్తాడు. నువ్వు ఈ దు'ఆ పఠించు అని అన్నారు.*"అల్లాహుమ్మ క్ఫినీ బి'హలాలిక 'అన్ 'హరామిక వఅ'గ్ననీ బిఫ'ద్లిక అమ్మన్ సివాక."* - 'ఓ నా ప్రభూ! పరిశుద్ధ మైన సంపాదనతో నా అవసరాలన్నీ తీర్చు, అక్రమ ఆర్జన నుండి నన్ను కాపాడు. నీ అనుగ్రహాలతో నన్ను ఇతర విషయాల్లో నిరపేక్షాపరునిగా చెయ్యి.' (తిర్మిజి', బైహఖీ-ద'అవాతిల్ కబీర్)

మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٢٤٥٠ - [٣٥] (صحيح) (٧٥٧/٢)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا جَلَسَ مَجْلِسًا أَوْ صَلّٰى تَكَلَّمَ بِكَلِمَاتٍ فَسَأَلْتُهُ عَنِ الْكَلِمَاتِ فَقَالَ: "إِنْ تَكَلَّمَ بِخَيْرٍ كَانَ طَابِعًا عَلَيْهِنَّ إِلَى يَوْمِ الْقِيَامَةِ وَإِنْ تَكَلَّمَ بِشَرٍّ كَانَ كَفَّارَةً لَهُ: "سُبْحَانَكَ اَللّٰهُمَّ وَبِحَمْدِكَ لَا إِلٰهَ إِلَّا أَنْتَ أَسْتَغْفِرُكَ وَأَتُوْبُ إِلَيْكَ". رَوَاهُ النَّسَائِيُّ.

2450. (35) [2/757-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఎక్కడైనా కూర్చున్నా లేదా నమా'జ్ చేసినా తరువాత కొన్ని శుభ వచనాలు పలికేవారు. నేను వాటి గురించి అడిగాను. దానికి ప్రవక్త (స), 'ఈ శుభవచనాలకు ముందు ఏవైనా మంచి మాటలు మాట్లాడి ఉంటే వాటిపై ఇవి తీర్పుదినం వరకు ముద్రగా మారి పోతాయి. అంటే ఆ వచనాలు సురక్షితంగా ఉంటాయి. వాటి పుణ్యం ఎన్నడూ వ్యర్థం కాదు. ఏ విధంగా ముద్రవేయబడినది వ్యర్థం కాదో. ఒకవేళ వాటికన్నా ముందు చెడు మాట్లాడితే, ఈ వచనాలు వాటికి పరిహారంగా అవుతాయి. ఆ వచనాలు ఇవి, *"సుబ్'హానక అల్లాహుమ్మ వబి'హమ్దిక లాఇలాహ ఇల్లా అన్'త అస్'త'గ్ఫిరుక వఅతూబు ఇలైక"* - 'ఓ అల్లాహ్! నేను నీ పరిశుద్ధతను కొనియాడుతున్నాను. నిన్ను స్తుతిస్తున్నాను. నీవు తప్ప ఆరాధ్యులెవరూ లేరు, నేను క్షమాపణ కోరుతున్నాను. నీ వైపే పశ్చాత్తాపంతో మరలుతున్నాను.' (నసాయి')

٢٤٥١ - [٣٦] (لم تتم دراسته) (٧٥٧/٢)

وَعَنْ قَتَادَةَ: بَلَغَهُ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا رَأَى الْهِلَالَ قَالَ: "هِلَالُ خَيْرٍ وَّرُشْدٍ هِلَالُ خَيْرٍ وَّرُشْدٍ هِلَالُ خَيْرٍ وَّرُشْدٍ. آمَنْتُ بِالَّذِيْ خَلَقَكَ" ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ يَقُوْلُ: "اَلْحَمْدُ لِلّٰهِ الَّذِيْ ذَهَبَ بِشَهْرِ كَذَا وَجَاءَ بِشَهْرِ كَذَا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

2451. (36) [2/757-అపరిశోధితం]

ఖతాదహ్ (ర) కథనం: ప్రవక్త (స) మొదటి తేదీ నెల వంకను చూచి , "హిలాలు 'ఖైరిన్ వరుష్దిన్, హిలాలు 'ఖైరిన్ వ రుష్దిన్, హిలాలు 'ఖైరిన్ వ రుష్దిన్, ఆమంతు బిల్లజీ' 'ఖలఖక మూడుసార్లు, తరువాత, అల్'హమ్దులిల్లాహిల్లజీ' జ'హబబిషహ్రిక జ'వజాఅ' బిషహ్రి కజ' అని పఠించేవారు." (అబూ దావూద్)

'ఈ నెలవంక మంచిదీ, పుణ్యప్రదమైనదీను. ఈ నెలవంక మంచిదీ పుణ్యప్రదమైనదీను, ఈ నెలవంక మంచిదీ పుణ్య ప్రదమైనదీను. నిన్ను సృష్టించిన వాడిని నేను విశ్వసించాను. స్తోత్రాలన్నీ అల్లాహ్ (త) కొరకే. ఆ నెలను తీసుకువెళ్ళాడు, ఈ నెలను తీసుకు వచ్చాడు.' (అబూ దావూద్)

٢٤٥٢ - [٣٧] (لم تتم دراسته) (٧٥٧/٢)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ كَثُرَ هَمُّهُ فَلْيَقُلْ: اَللّٰهُمَّ إِنِّيْ عَبْدُكَ وَابْنُ عَبْدِكَ وَابْنُ أَمَتِكَ وَفِيْ قَبْضَتِكَ نَاصِيَتِيْ بِيَدِكَ مَاضٍ فِيَّ حُكْمُكَ عَدْلٌ فِيَّ قَضَاؤُكَ أَسْأَلُكَ بِكُلِّ اسْمٍ هُوَ لَكَ سَمَّيْتَ بِهِ نَفْسَكَ أَوْ أَنْزَلْتَهُ فِيْ كِتَابِكَ أَوْ عَلَّمْتَهُ أَحَدًا مِنْ خَلْقِكَ أَوْ أَلْهَمْتَ عِبَادَكَ أَوِ اسْتَأْثَرْتَ بِهِ فِيْ مَكْنُوْنِ الْغَيْبِ عِنْدَكَ أَنْ تَجْعَلَ الْقُرْآنَ رَبِيْعَ قَلْبِيْ وَجِلَاءَ هَمِّيْ وَغَمِّيْ مَا قَالَهَا عَبْدٌ قَطُّ إِلَّا أَذْهَبَ اللهُ غَمَّهُ وَأَبْدَلَهُ فَرَحًا". رَوَاهُ رَزِيْنٌ.

2452. (37) [2/757-అపరిశోధితం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "చాలా అధికంగా దుఃఖం విచారంలో ఉన్న వ్యక్తి ఈ దు'ఆను పఠించాలి. దీన్ని పఠించిన వారి విచారాన్ని, దుఃఖాన్ని అల్లాహ్ (త) తొలగించివేస్తాడు. ఇంకా దానికి బదులుగా సుఖసంతో షాలను ప్రసాదిస్తాడు. ఆ దు'ఆ ఇది: "అల్లాహుమ్మ ఇన్నీ అబ్'దుక, వబ్నుఅబ్ దిక ,వబ్ను అమతిక, వఫీ ఖబ్'దతిక, నాసియతీ బియదిక, మాది ఫి 'హుక్ముక, అద్లున్ ఫీయ ఖ'దావుక ,అస్అలుక బికుల్లి ఇస్మిన్, హువలక సమ్మైత బిహి నఫ్సక, అవ్ అన్'జల్తహు ఫీ కితాబిక, అవ్ అల్లమ్తహు అ'హదన్ మిన్ ఖల్ఖిక, అవ్ అల్ హమ్'త ఇబాదక, అవిస్తాస'ర్'త బిహి ఫీ మక్నూనిల్ గైబి ఇందక, అన్ తజ్అలల్ ఖుర్ఆన రబీఅ ఖల్బీ వజిలాఅ హమ్మి వ గమ్మీ." - 'ఓ నా ప్రభూ! నేను నీ దాసుణ్ణి, నీ దాసుని-నీ దాసి కుమారుణ్ని. నా నుదురు నీ చేతిలో ఉంది. నీవు జారీచేసే ప్రతి ఉత్తరువు నాపై అమలు జరుగుతుంది. నా విషయంలో నీవు చేసే ప్రతి తీర్పు న్యాయంతో కూడుకున్నది. నీవు నీ కోసం ఇష్టపడిన, నీ గ్రంథంలో అవతరింపజేసిన, నీవు నీ సృష్టికి నేర్పించిన, నీ అగోచర జ్ఞానంలో భద్రంగా ఉంచిన పేర్లను సాధనంగా చేసుకొని అర్థిస్తున్నాను. ఖుర్ఆన్ను నా హృదయానికి వసంతంగా నా కళ్ళకు జ్యోతిగా నా విచార దుఃఖాలను దూరం చేసే సాధనంగా చెయ్యి.'(ర'జీన్)

٢٤٥٣ - [٣٨] (صحيح) (٧٥٨/٢)

وَعَنْ جَابِرٍ قَالَ: كُنَّا إِذَا صَعِدْنَا كَبَّرْنَا وَإِذَا انزَلْنَا سَبَّحْنَا. رَوَاهُ الْبُخَارِيُّ

2453. (38) [2/758-దృఢం]

జాబిర్ (ర) కథనం: "మేము ఎత్తైన ప్రదేశానికి ఎక్కి నప్పుడు '*అల్లాహు అక్బర్*' అని, క్రిందికి దిగినపుడు '*సుబ్'హానల్లాహ్*' అని పలికేవారం. (బు'ఖారీ)

٢٤٥٤ - [٣٩] (لم تتم دراسته) (٧٥٨/٢)

وَعَنْ أَنَسٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ إِذَا كَرَبَهُ أَمْرٌ يَقُوْلُ: "يَا حَيُّ يَا قَيُّوْمُ بِرَحْمَتِكَ أَسْتَغِيْثُ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ وَلَيْس بِمَحْفُوْظٍ.

2454. (39) [2/758-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) కు ఏదైనా పని కష్ట మైనదిగా ఉంటే ఈ దు'ఆ పఠిస్తారు. "యా 'హయ్యు యా ఖయ్యూము. బిర'హ్మతిక అస్త'గీసు." - 'శాశ్వత సజీవుడా! అందరినీ ఆదుకునేవాడా! నేను నీ కారుణ్యం ద్వారా ఫిర్యాదు చేస్తున్నాను.'' (తిర్మిజి' / ఏకోల్లేఖనం, ఈ 'హదీసు' ఆధార పరంపర భద్రపరచ బడలేదు)

٢٤٥٥ - [٤٠] (لم تتم دراسته) (٧٥٨/٢)

وَعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: قُلْنَا يَوْمَ الْخَنْدَقِ: "يَا رَسُوْلَ اللهِ هَلْ مِنْ شَيْءٍ نَقُوْلُهُ؟" فَقَدْ بَلَغَتِ الْقُلُوْبُ الْحَنَاجِرَ. قَالَ: نَعَمْ. "اَللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِنَا وَآمِنْ رَوْعَاتِنَا". قَالَ: فَضَرَبَ اللهُ وُجُوْهَ أَعْدَائِهِ بِالرِّيْحِ وَهَزَمَ اللهُ بِالرِّيْحِ. رَوَاهُ أَحْمَدُ.

2455. (40) [2/758-అపరిశోధితం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: కందక యుద్ధం నాడు మేము ప్రవక్త (స)ను ఇలా ప్రశ్నించాము, "ఓ అల్లాహ్ ప్రవక్తా! మా హృదయాలు గొంతులోకి వచ్చాయి, ఏదైనా దు'ఆ ఉంటే చెప్పండి. మేము చదవడానికి.'' అంటే మేము చాలా అశాంతికి, ఆందోళనకు గురిఅయ్యాము, అని అర్థం. ప్రవక్త (స) అవును, ఆ దు'ఆ ఇది అని అన్నారు. "అల్లాహు మ్మస్తుర్ 'అవ్రాతినా వ ఆమిన్ రౌ'ఆతినా."- 'ఓ అల్లాహ్! మా లోపాలను కప్పిపుచ్చు, ఇంకా మాకు భయం నుండి ప్రశాంతతను ప్రసాదించు.'

ఉల్లేకనకర్త కథనం: ఈ దు'ఆ శుభం వల్ల అల్లాహ్ తుఫాను గాలి ద్వారా శత్రువులను వెనుతిరిగేటట్లు చేసాడు. ఇంకా వారిని ఓటమికి అవమానానికి గురిచేసాడు. (అ'హ్మద్)

٢٤٥٦ - [٤١] (لم تتم دراسته) (٧٥٨/٢)

وَعَنْ بُرَيْدَةَ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم إِذَا دَخَلَ السُّوْقَ قَالَ: "بِسْمِ اللهِ اَللّٰهُمَّ إِنِّيْ أَسْأَلُكَ خَيْرَ هَذِهِ السُّوْقِ وَخَيْرَ مَا فِيْهَا وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّهَا وَشَرِّ مَا فِيْهَا. اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ أَنْ أُصِيْبَ فِيْهَا صَفْقَةً خَاسِرَةً". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ الدَّعْوَاتِ الْكَبِيْرِ.

2456. (41) [2/758-అపరిశోధితం]

బురైదహ్ (ర) కథనం: ప్రవక్త (స) బజారుకు వెళ్ళినపుడు ఈ దు'ఆ పఠించేవారు, "బిస్మిల్లాహి అల్లా హుమ్మ ఇన్నీ అస్అలుక 'ఖైర హా'జ' స్సూఖి, వ 'ఖైర

2457. (1) [2/759-ఏకీభవితం]

అబూహురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మీరు ఆపదలు, కష్టాలనుండి, దురదృష్టం నుండి, చెడు తీర్పుల నుండి, శత్రువుల సంతోషం నుండి అల్లాహ్‌ను శరణుకోరండి.

''అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ జహ్‌దిల్ బలాయి' వదర్‌కిష్షఖాయి' వ సూయి'ల్ ఖ'దాయి వ షమాతతిల్ అ'అదాయి'.'' - 'ఆపదల నష్టాన్నుండి, దురదృష్టం నుండి చెడు తీర్పుల నుండి, శత్రువుల సంతోషం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٥٨ - [٢] (متفق عليه) (٧٥٩/٢)

وَعَنْ أَنَسٍ قَالَ كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحُزْنِ وَالْعِجْزِ وَالْكَسْلِ وَالْجُبْنِ وَالْبُخْلِ وَضِلَعِ الدَّيْنِ وَغَلَبَةِ الرِّجَالِ".

2458. (2) [2/759-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు. ''అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక మినల్ హమ్మి వల్'హుజ్‌ని వల్ 'అజ్'జి వల్ కస్‌లి వల్ జుబ్‌ని వల్‌బు'ఖ్‌లి వ'దలయి'ద్దైని వ 'గలబతి ర్రిజాలి.''- 'ఓ అల్లాహ్! దుఃఖం, విచారాల నుండి, దీనత్వం, బద్ధకం, పిరికితనం, పిసినారి తనం, రుణభారం, ప్రజల బలవంతం వత్తిడి నుండి నీ శరణు కోరుతున్నాను.' (బు'ఖారీ, ముస్లిమ్)

٢٤٥٩ - [٣] (متفق عليه) (٧٥٩/٢)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْكَسْلِ وَالْهَرَمِ وَالْمَغْرَمِ وَالْمَأْثَمِ. اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ النَّارِ وَفِتْنَةِ النَّارِ وَفِتْنَةِ الْقَبْرِ وَعَذَابِ الْقَبْرِ وَمِنْ شَرِّ فِتْنَةِ الْغِنَى وَمِنْ شَرِّ فِتْنَةِ الْفَقْرِ وَمِنْ شَرِّ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ. اَللّٰهُمَّ اغْسِلْ خَطَايَايَ بِمَاءِ الثَّلْجِ وَالْبَرْدِ وَنَقِّ قَلْبِيْ كَمَا يُنَقَّى الثَّوْبُ الْأَبْيَضُ مِنَ الدَّنَسِ وَبَاعِدْ بَيْنِيْ وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ".

2459. (3) [2/759-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను పఠించేవారు, ''అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మినల్ కస్‌లి వల్ 'హరమి వల్ మ'గ్‌రమి వల్ మాసమి, అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ అజా'బిన్నారి,

మాఫీహా, వ అ'ఊజుబిక మిన్ షర్రిహా, వ షర్రి మా ఫీహా, అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజుబిక అన్ ఉ'సీబ ఫీహా 'సఫఖతన్ 'ఖాసిరతన్.'' - 'అల్లాహ్ పేరుతో, ఓ అల్లాహ్ నేను నిన్ను ఈ బజారు యొక్క మంచిని కోరుతున్నాను. ఈ బజారులో ఉన్న చెడునుంచి నీ శరణు కోరుతున్నాను. అదేవిధంగా ఈ కొనుగోలులో నష్టపోవటాన్నుండి నేను నీ శరణు కోరుతున్నాను.'' (బైహఖీ - ద'అవాతుల్ కబీర్)

=====

٨- بَابُ الْإِسْتِعَاذَةِ

8. శరణు కోరే (ఇస్తిఆజ'హ్) దు'ఆలు

మానవుని జీవితంలోని కష్టాలు, నష్టాలు, ఆపదలు అతన్ని చుట్టుముట్టి ఉన్నాయి. ఈ కష్టనష్టాలు, ఆపదలు అన్నీ తాను స్వయంగా పాపాలకు పాల్పడిన దాని ఫలితమే. ప్రతి వ్యక్తి వీటి ద్వారా ముక్తి, సాఫల్యాలు పొందాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. అయితే ప్రవక్త సాంప్రదాయాన్ని అనుసరించటమే అన్నిటికంటే మంచి పద్ధతి. ప్రవక్త (స) కష్టాల నుండి నష్టాల నుండి, ఆపదల నుండి అల్లాహ్‌ను శరణుకోరారు. అదే విధంగా తన అనుచరులకు కూడా దీన్ని గురించి శిక్షణ ఇచ్చారు. "మీకేదైనా కష్టం సంభవిస్తే అల్లాహ్(త)ను శరణు కోరండి, అల్లాహ్ (త) వాటిని దూరం చేస్తాడు అని తన అనుచరులకు హితబోధ చేసారు. అనుచరులు దీన్ని అనుసరించారు. అల్లాహ్ (త) వారి కష్టాలను దూరం చేసి వారికి సుఖప్రదమైన జీవితం ప్రసాదించాడు. మనం కూడా మన కష్టాలను దూరం చేయటానికి ప్రవక్త (స) చూపెట్టిన పద్ధతిని అనుసరించి ఆచరిస్తే ఇన్‌షా అల్లాహ్ కష్టాలు నష్టాలు తొలగిపోతాయి. ప్రవక్త (స) శరణు కోరే దు'ఆలను క్రమం తప్పకుండా సమయానుసారంగా పఠిస్తూ ఉండండి. అల్లాహ్ (త) ముస్లిములందరి ఆపదలను, కష్టాలను తొలగించు గాక. ఆమీన్!

మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٢٤٥٧ - [١] (متفق عليه) (٧٥٩/٢)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم "تَعَوَّذُوْا بِاللهِ مِنْ جَهْدِ الْبَلَاءِ وَدَرْكِ الشَّقَاءِ وَسُوْءِ الْقَضَاءِ وَشَمَاتَةِ الْأَعْدَاءِ".